పట్టణంలో రసవత్తర రాజకీయం!

ప్రజాశక్తి - సాలూరు

వేగావతి నదీ తీరాన వెలసిన చారిత్రక వాణిజ్య కేంద్రం, ఎర్రజెండా ఉద్యమాలకు ప్రతీకగా నిలిచిన పురాతన పట్టణం సాలూరు స్థానిక సమరానికి ముందే రాజకీయ వాతావరణం భగ్గుమంది. జిల్లాలోనే రెండో పెద్ద పురపాలక సంఘంగా గుర్తింపు పొందిన సాలూరు మున్సిపాలిటీ ఒకప్పుడు 29 వార్డులతో ఉండగా, విస్తరణ అనంతరం 32 వార్డులకు చేరింది. తాజాగా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీసి మహిళకు కేటాయించడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టిడిపి-కూటమి, వైసిపిలో టికెట్ల వేట ముమ్మరమైంది. తమ సతీమణులను ఎలాగైనా చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలని ఆశిస్తున్న నాయకులు అగ్ర నాయకత్వం చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు.

వరుసగా నాలుగోసారి మహిళకే.. పురుష నేతలకు మళ్లీ నిరాశే!

సాలూరు మున్సిపాలిటీ పీఠం వరుసగా నాలుగోసారి కూడా మహిళలకే రిజర్వ్ కావడంతో, గత 20 ఏళ్లుగా చైర్మన్ కుర్చీపై కూర్చోవాలని కలలుగంటున్న పురుష నాయకులకు తీవ్ర నిరాశే మిగిలింది. గతంలో: టిడిపి తరఫున గొర్లె విజయకుమారి, కాంగ్రెస్ తరఫున ముగడ గంగమ్మ, వైసిపి తరఫున పువ్వల ఈశ్వరమ్మ చైర్‌పర్సన్లుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు కూడా రిజర్వేషన్ మహిళకే (బీసి మహిళ) దక్కడంతో, నేతలు తమ సతీమణుల పేర్లను తెరపైకి తెచ్చి చైర్మన్ గిరీని తమ కుటుంబంలోనే నిలుపుకోవాలని సర్వశక్తులూ ఒడ్డుతున్నారు.

మహిళా ఓటర్లే నిర్ణాయకం

మున్సిపాలిటీ పరిధిలోని 41,934 మంది ఓటర్లలో మహిళలే పైచేయి సాధించారు. మహిళా ఓటర్లు: 21,893 ఉండగా, పురుష ఓటర్లు: 20,039, ఇతరులు: 2 ఉన్నారు. పురుషుల కంటే దాదాపు 1,854 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. పీఠం కూడా మహిళకే రిజర్వ్ కావడంతో ఎన్నికల ఫలితాల్లో మహిళా ఓటర్ల తీర్పే అత్యంత కీలకం కానుంది. పట్టణంలో కొప్పుల వెలమ, కాపు, వైశ్య, తెలగ, నాగవంశం తదితర సామాజిక వర్గాల ప్రాబల్యం బలంగా ఉండడంతో ప్రధాన పార్టీలు ఆయా సామాజిక సమీకరణాలపై దృష్టి సారించాయి.

టిడిపి- కూటమిలో టికెట్ల కోసం పైరవీల జోరు

కూటమి తరఫున చైర్మన్ టికెట్ దక్కించుకునేందుకు పలువురు నాయకులు రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వద్ద తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు భార్య శ్యామల కోసం ముమ్మరంగా యత్నిస్తున్నారు. మాజీ కౌన్సిలర్ వైకుంఠపు హర్షవర్ధన్ తన సతీమణి పేరును గట్టిగా ప్రతిపాదిస్తున్నారు. మాజీ కౌన్సిలర్ కొనిసి చిన్ని తన భార్య, మాజీ కౌన్సిలర్ వరలక్ష్మి, కేతిరెడ్డి చంద్ర తన భార్య మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రీదేవి కోసం మంత్రి వద్ద తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు, కూటమి పొత్తులో భాగంగా ఈ స్థానం ఒకవేళ జనసేనకు కేటాయిస్తే మాజీ మున్సిపల్ వైస్‌చైర్పర్సన్ జరజాపు ఈశ్వరరావు తన కోడలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జర్జాపు దీప్తికి అవకాశం ఇవ్వాలని జనసేన అధిష్టానం వద్ద తమ అభిమతాన్ని తెలియజేసినట్లు తెలుస్తోంది.

వైసిపి తెరపైకి పాత, కొత్త ముఖాలు

ఇదిలా ఉండగా వైసిపిలోనూ చైర్మన్ అభ్యర్థిత్వం కోసం అంతర్గత పోరు తీవ్రంగా ఉంది. పట్టణ వైసిపి అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు తన భార్యకు అభ్యర్థిత్వం దక్కేలా గట్టిగా పావులు కదుపుతున్నారు. మాజీ కౌన్సిలర్, ఇటీవలే పార్టీలో చేరిన ద్వారపురెడ్డి పుండరీకాక్షయ్య తన సతీమణి విశాలాక్షికి టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి సైతం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆశావాహులు తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలంటూ మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర వద్ద ఇప్పటికే విన్నవించుకుని లాబీయింగ్ సాగిస్తున్నారు. 32 వార్డుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

పురాతన సాలూరు మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకునేందుకు పార్టీల అధినాయకత్వాలు ఎవరికి జై కొడతాయో, టికెట్ దక్కని నాయకులు అధిష్టానం మాటకు కట్టుబడి ఉంటారా లేక రెబల్స్‌గా అవతరిస్తారా అన్నది పట్టణంలో ఆసక్తికరంగా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే సాలూరులో రాజకీయ సెగలు గరిష్ఠ స్థాయికి చేరాయి..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
తేది : 12.10.2026
... రూ. 7.90 లక్షలు ... 17.10.2026 ... 28.10.2026 ... https://tender.apeprocurement.gov.in ...
DIPRNo.21809/CL/ADVT/1/1/2021-22

VISHNU INSTITUTE OF TECHNOLOGY
(Autonomous)
Approved by AICTE, New Delhi and Permanently Affiliated to JNTUK, Kakinada
Accredited by NBA & NAAC with 'A++' grade
VISHNUPUR, BHIMAVARAM-534202, W.G.DIST., A.P. Tel : 08816-251333
NOTIFICATION FOR B.TECH. ADMISSION UNDER CATEGORY 'B' SEATS (2026-27)
Eligible students can apply for admission into B.Tech. in the following courses under Category 'B' (Non-NRI) and unfilled NRI quota seats (converted to Non-NRI) for the A.Y. 2026-27.

Branch	CSE	CAD	CSM	INF	CSB	ECE	EEE	MEC	CIV
No.of Seats	72	54	54	36	18	54	18	18	18

Category 'B' - Non-NRI seats will be filled by the Institution in each course on merit basis with the eligible candidates as per the guidelines of APSCHE. The application along with copies of relevant certificates shall be submitted at the college office on or before 21.10.2026 by 04-00 pm. Admissions will be conducted as per G.O.Ms.No.32, 33 & 20, Higher Education (EC-2) Department, dt.27.08.2022 and guidelines of Commissionerate of Higher Education, (Letter No.EHE02/100/2026-DD-TECH-CTE dated 13.10.2026).
For further information, contact @ +91 99494 86543
Date : 15.10.2026 Director

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో డిఆర్ ఓ సత్తిబాబు

ప్రజాశక్తి-విజయనగరం కోట, టౌన్

రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పరిపాలనా, విధి నిర్వహణ, సర్వీసు సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ విజయనగరం జిల్లా ప్రతినిధులు సిహెచ్. బంగారురాజు, ఆదిలక్ష్మి జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబుకు వినతి పత్రం సమర్పించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు నిర్వహించిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని, తహసీల్దార్లు సూచించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై అనవసరమైన పని ఒత్తిడిని తగ్గించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిఆర్ఒ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, విజయనగరం జిల్లా ప్రతినిధులు సిహెచ్.బంగారురాజు, ఆదిలక్ష్మి తదితరులు మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (PGRS), రెవెన్యూ క్లినిక్‌లకు తహసీల్దార్లకు బదులుగా డిప్యూటీ తహసీల్దార్లను నియమించేందుకు అనుమతించాలని కోరారు. తహసీల్దార్లపై ఆరోపణలు లేదా ఫిర్యాదులు వచ్చినప్పుడు వాస్తవాలను నిష్పక్షపాతంగా పరిశీలించి తగిన పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాచార హక్కు చట్టం–2005 కింద వచ్చే దరఖాస్తులను చట్ట నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, ఏకరీతిలో పరిష్కరించేందుకు తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ఏసిబి ఆకస్మిక తనిఖీలకు సంబంధించి విచారణాధికారుల వద్ద దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విచారణలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, విజయనగరం జిల్లా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



డిఆర్ఒ సత్తిబాబుకు వినతినిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు అధ్యక్షతంలో గురువారం నిర్వహించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్టేట్ టీచర్స్ యూనియన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు వై.అప్పారావు ప్రస్తావించారు. ఈనెల 26, 27, 28 తేదీలలో అమ్మవారి పండగలు ఉన్నందున ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిధిలోని మున్సిపల్ ఎన్నికలను రెండు రోజులు వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్యబీమా పథకం ద్వారా వైద్య సేవలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సంక్షేమం, విద్యా వ్యవస్థ అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్లు

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం
- ఏర్పాట్లు పూర్తి చేసిన నగర పాలక సంస్థ అధికారులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నేటి నుంచి నగర పాలక సంస్థ, మున్సిపల్ ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణ ప్రక్రియం ప్రారంభం కానుంది. ఈనెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరించనున్నారు. నగర పాలక సంస్థ లో 62 డివిజన్లకు సంబంధించిన వార్డు సభ్యులు,మేయర్ అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయం లో మొదటి అంతస్తు,రెండో అంతస్తులో నామినేషన్లు స్వీకరణ కు 16 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రతి నాలుగు వార్డులకు ఒక కౌంటర్ చొప్పున నగర పాలక సంస్థ కార్యాలయం లో ఏర్పాట్లు పూర్తి చేశారు. నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ఎన్నికల ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించనున్నారు. పార్వతీపురం మున్సిపాలిటీలో 36 వార్డులకు, నెల్లిమర్ల నగర పంచాయతీలో 23 వార్డులు, బొబ్బిలిలో 36 వార్డులకు, సాలూరు 32, పాలకొండలో 28 వార్డులకు నామినేషన్లు దాఖలు కానున్నాయి. ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలు

నగర పాలక సంస్థ లో వార్డు సభ్యులుగా, మేయర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను ఎన్నికల కమిషనర్ విడుదల చేసింది. వాటిలో ప్రధానంగా ప్రతి అభ్యర్థి 21 ఏళ్లు నిండిన వారై ఉండాలి. రిజర్వేషన్ల ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాలు ఉండాలి. జనరల్ అభ్యర్థులు రూ.5వేలు ధరావత్తు చెల్లించాలి, ఎస్సీ,ఎస్టీ, బిసి లకు రూ.2500 ధరావత్తు చెల్లించాలి. సభ్యులతో పాటు మరో ఇద్దరు అభ్యర్థులకు మాత్రమే అభ్యర్థి వెంట నామినేషన్ వేసేందుకు అనుమతి.

అభ్యర్థులకు ఉండకూడని అర్హతలు

నేర చరిత్ర,శిక్ష పడిన వారు అనర్హులు. ప్రభుత్వ, లేదా నగర పాలక సంస్థ కార్యాలయాల్లో కాంట్రాక్టర్లు అయి ఉండకూడదు. ఇతర స్థానిక సంస్థలు లో పదవులు పొంది ఉండకూడదు.

VISHNU WOMEN'S UNIVERSITY
Vishnupur, Bhimavaram - 534202, W.G. Dist., A.P.
Approved by UGC, AICTE and Govt.of Andhra Pradesh
Website: www.vwu.edu.in, Email: info@vwu.edu.in, Ph: 9949433561
NOTIFICATION FOR B.TECH. ADMISSION UNDER CATEGORY 'B' SEATS (2026-27)
Eligible students can apply for admission into B.Tech. in the following courses under Category 'B' (Non-NRI) and unfilled NRI quota seats (converted to Non-NRI) for the A.Y. 2026-27.

Branches	CSE	CAD	CSM	CSC	INF	EVT	ECE	EEE	MEC	CIV
Intake	54	36	114	18	54	39	36	18	18	18

Category 'B' - Non-NRI seats will be filled by the University in each course on merit basis with the eligible candidates as per the guidelines of CTE. The application along with copies of relevant certificates shall be submitted at the University office on or before 21.10.2026 by 04-00 pm. Admissions will be conducted as per G.O.Ms.No.32, 33 & 20, Higher Education (EC-2) Department, dt.27.08.2022 and guidelines of Commissionerate of Higher Education, (Letter No.EHE02/100/2026-DD-TECH-CTE dated 13.10.2026).
For further information, contact @ +91 99494 33561
Date : 15.10.2026 REGISTRAR

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సర్ సిల్వర్ జూబ్లీ బ్రాంచ్ (10711)
ఫోన్: 94416 47493

శ్రీమతి ...	మొత్తం బకాయిలు: రూ.35,00,000/-	i. Registration No.: AP39UJ5433 ii. Year of Registration: 2022 iii. Year of Manufacturing: 2022 iv. Make: ASHOK LEYLAND v. Model: CONTRACT CARRIAGE vi. Colour: White and Blue vii. Chassis No.: MB1PBEHD0NEEJ2096 viii. Engine No.: NEEZ415039 ix. Fuel Used: DIESEL x. Meter reading (Odometer): Transmission	రూ. 18,85,000/- ధరావత్తు 10% రూ. 1,88,500/-
శ్రీ ...	మొత్తం బకాయిలు: రూ.29,80,000/-	i. Registration No.: AP39UJ5434 ii. Year of Registration: 2022 iii. Year of Manufacturing: 2022 iv. Make: ASHOK LEYLAND v. Model: CONTRACT CARRIAGE vi. Colour: White and Blue vii. Chassis No.: MB1PBEHD3NEEJ2089 viii. Engine No.: NEEZ415072 ix. Fuel Used: DIESEL x. Meter reading (Odometer): Transmission	రూ. 18,85,000/- ధరావత్తు 10% రూ. 1,88,500/-

IFSC : UBIN0810711
తేది : 14.10.2026.

బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి

కమిషనర్ బాలస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరపాలక సంస్థకు జరగనున్న ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతమైన పాత్రను పోషించాలని ఎన్నికల సిబ్బందికి కమిషనర్ బాలస్వామి సూచించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల విధులను వివరించారు. నామినేషన్ల స్వీకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నామపత్రాల పరిశీలన, అభ్యర్థుల అర్హతలు, అనర్హతలు వంటి విషయాలను వివరించారు. నామినేషన్ల స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు అన్ని ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని అన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.

equitas ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
ఫోన్: 044-42995000, 044-42995050
స్థిరాస్తి అమ్మకానికి సంబంధించిన అమ్మకపు ప్రకటన
Rs.6383000 / 29.11.2026 From 11.00 AM to 12.30 PM / Loan Account No: ELPKRNAD0071474 / Rs.638300 / Rs.10,000
తేది 16.10.2026, ప్రదేశం - కాకినాడ

జెడ్‌పి పీఠంపై ఆశావహుల చూపు

- టిడిపి నుంచి తెరపైకి మృణాళిని, కంది రమాదేవి పేర్లు
- వైసిపి నుంచి ఝాన్సీలక్ష్మి లేదా అనూషకు అవకాశం?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ మంత్రి కిమిడి మృణాళిని, టిడిపి నాయకుడు కంది చంద్రశేఖర్ భార్య రమాదేవి ఈ పదవిని ఆశిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. మరోవైపు వైసిపి నుంచి జెడ్పీ మాజీ చైర్మన్ బొత్స ఝాన్సీ లక్ష్మి లేదా ఆమె కుమార్తె డాక్టర్ అనూష పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, వీరిలో కొందరి పేర్లు ఇతర కీలక పదవులకు కూడా వినిపిస్తుండటంతో అభ్యర్థుల ఎంపికపై ఆయా పార్టీల అధిష్టానాలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

టిడిపి నుంచి మాజీ మంత్రి కిమిడి మృణాళిని, కంది చంద్రశేఖర్ భార్య రమాదేవి పేర్లు తెరపైకి రావడంతో పార్టీ ఎవరికి అవకాశం కల్పిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. సామాజిక సమీకరణలు, పార్టీకి ఉన్న రాజకీయ అవసరాలు, స్థానిక నాయకుల అభిప్రాయాలు అభ్యర్థి ఎంపికలో కీలకం కానున్నాయి. అయితే, ఇప్పటివరకు ఈ పేర్లపై అధికారిక ప్రకటన వెలువడలేదు. వైసిపి విషయానికొస్తే, బొత్స ఝాన్సీ లక్ష్మి లేదా ఆమె కుమార్తె డాక్టర్ అనూషకు అవకాశం కల్పించవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఝాన్సీలక్ష్మి పేరు విశాఖపట్నం మేయర్ పదవికి, డాక్టర్ అనూష పేరు రానున్న ఎన్నికల్లో భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పరిశీలనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో ఒకే కుటుంబానికి చెందిన పేర్లు వేర్వేరు కీలక పదవుల కోసం వినిపిస్తుండటం వైసిపి అభ్యర్థుల ఎంపికలో మరో అంశంగా మారింది.

ఈ నేపథ్యంలో జెడ్పీ చైర్మన్ పదవికి ఎవరిని ఎంపిక చేయాలి? ఇతర పదవుల కోసం ఎవరిని పరిశీలించాలి? అనే అంశాలపై పార్టీ నాయకత్వం పునరాలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఇవన్నీ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న అంచనాలు, ప్రచారాలే తప్ప అధికారికంగా ఖరారైన నిర్ణయాలు కావు.

మొత్తానికి.. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కోసం టిడిపి , వైసిపిల్లో పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, తుది నిర్ణయం మాత్రం పార్టీ అధిష్టానాల చేతుల్లోనే ఉంది. రిజర్వేషన్లు, సామాజిక సమీకరణలు, ఇతర పదవుల కోసం జరుగుతున్న కసరత్తు నేపథ్యంలో చివరకు ఎవరికి అవకాశం దక్కుతుందనేది అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే స్పష్టత రానుంది.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ డిమాండ్ నోటీసు

2	TCHHL0977000 100022362 & TCHIN0977000 00224744		12-10-2026 నాటికి రూ. 15,42,171/-	12.10.2026 & 03-10-2026
3	TCHHL0462000 100177601 & TCHIN0462000 00189934		12-10-2026 నాటికి రూ. 20,61,991/-	12.10.2026 & 03-10-2026

తేది: 16.10.2026, స్థలం: అనకాపల్లి

HFS Hiranandani Financial Services
హీరానందాని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఫోన్ నెం: 022-25763623
డిమాండ్ నోటీసు
LAN: 437502710101941
13-అక్టోబర్-2026 / 08-10-2026 నాటికి రూ. 28,95,514/-

పంచాయతీలకు
రిజర్వేషన్లు ఖరారు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో మొత్తం 775 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటికి సామాజిక వర్గాలు, మహిళల వారీగా రిజర్వేషన్లు కేటాయించారు. బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో 206, చీపురుపల్లి డివిజన్‌లో 242, విజయనగరం డివిజన్‌లో 327 పంచాయతీలు ఉన్నాయి. రిజర్వేషన్ల ప్రకటనతో సర్పంచ్ పదవులను ఆశిస్తున్న నాయకుల్లో రాజకీయ కదలికలు మొదలయ్యాయి. చాలా చోట్ల రిజర్వేషన్లు తారుమారు కావడంతో కొందరిలో నిరాశ నెలకొంది.

మొత్తం 775 సర్పంచ్ స్థానాల్లో ఎస్టీలకు 18, ఎస్సీలకు 83, బీసీలకు 279 స్థానాలు కేటాయించారు. మిగిలిన 395 స్థానాలు అన్‌రిజర్వుడ్ కేటగిరీలో ఉన్నాయి. మహిళలకు అన్ని కేటగిరీల్లో కలిపి 379 స్థానాలు కేటాయించగా, జనరల్ కేటగిరీలో 395 స్థానాలున్నాయి.

రిజర్వేషన్ల కేటాయింపు

జిల్లాలో మొత్తం	
పంచాయతీలు	: 775
మహిళలు	: 379
ఎస్టీ	: 18
ఎస్సీ	: 83
బిసి	: 279
అన్ రిజర్వుడు	: 395

డివిజన్ల వారీగా పంచాయతీలు.. బొబ్బిలి రెవెన్యూ డివిజన్‌లో బాడంగి, బొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, దత్తిరాజేరు, గజపతినగరం, మెంటాడ మండలాల పరిధిలో 206 పంచాయతీలు ఉన్నాయి. చీపురుపల్లి డివిజన్‌లో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, రాజాం, రేగిడి ఆమదాలవలస, సంతకవిటి, వంగర మండలాల్లో 242 పంచాయతీలున్నాయి. విజయనగరం డివిజన్‌లో భోగాపురం, బొండపల్లి, డెంకాడ, గంట్యాడ, జామి, కొత్తవలస, లక్కవరపుకోట, నెల్లిమర్ల, పూసపాటిరేగ, శృంగవరపుకోట, వేపాడ, విజయనగరం మండలాల్లో 327 పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

మహిళలకు 379 స్థానాలు.. మహిళలకు కేటాయించిన స్థానాల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 35, బీసీలకు 133, అన్‌రిజర్వుడ్ కేటగిరీలో 206 ఉన్నాయి. దీంతో మహిళలకు గ్రామ పంచాయతీ పాలనలో గణనీయమైన ప్రాతినిధ్యం లభించనుంది. రిజర్వేషన్ల ప్రకటనతో ఏ గ్రామంలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై ఆశావహులు సమాలోచనలు ప్రారంభించారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా లేని చోట ప్రత్యామ్నాయ అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నారు.